సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

డిజిటల్

శనివారం, ఆగస్టు 24, 2024

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి

'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'

ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్: 99854 44342



## ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

- సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- నేరెళ్ల పీ హెచ్ సీ ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- తంగళ్లపల్లి కేజీబీవీ సందర్శన, విద్యార్థినులకు పాఠాలు బోధన

2 లో..



సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సందర్శనలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంతరావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ పెంచలయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వంశీ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నయీం జహ, డాక్టర్ సోనీ మని తనిఖీ చేశారు. గురువారం నమోదైన జ్వరం, రెండు డెంగ్యూ జ్వరాలు నమోదు కాగా, వారి వివరాలను తెలుసుకున్నారు. అవి వైరల్ ఫీవర్ అని నిర్ధారించారు. జ్వర పీడితులను కలుసుకొని వారి ఆరోగ్య వివరాలపై ఆరా తీశారు. అందులో భాగంగా వారి ఆరోగ్య స్థితిగతులు నిలకడగా ఉన్నట్టుగా (స్థిరంగా) నిర్ధారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.

- తెలంగాణ ప్రభ, సిరిసిల్ల





## భద్రతకు అధిక ప్రాధాన్యం

### ఎస్పీ అఖిల్ మహాజన్

3 లో..

పోక్సో యాక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన



## బదిలీపై వెళ్తున్న ఏఈవోకు ఘనంగా వీడ్కోలు

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** ఉద్యోగ రీత్యా బదిలీపై వెళ్తున్న మండలంలోని పొత్తూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి దొడ్ల లత శ్రీ కి రైతులు ,ప్రజా ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు .పొత్తూర్ గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభకు మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బదిలీపై సిరిసిల్లకు వెళ్తున్న దొడ్ల లత శ్రీతో పాటు ఏవో సురేష్ రెడ్డి ని రైతులు శాలువాతో సత్కరించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం ఉద్యోగములో చేరి మొదటగా పొత్తూర్ క్లస్టర్ కు ఎంపిక కావడం నా అదృష్టమన్నారు .ఏడు సంవత్సరాలు క్లస్టర్ గ్రామాల్లోరైతులకు సేవ చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఆమె భవోద్వేగానికి గురి అయ్యారు . ఎల్ల వేళలా అందుబాటులో ఉండి సేవలందించిన అధికారి అని రైతులు కొనియాడారు. ఇలాంటి అధికారిని కోల్పోవడం బాధాకరమని రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ గ్రామాల రైతులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



## వైభవంగా గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని వినాయక నగర్ కాలనీలో సంకట విమోచన గణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి వ్యవసాయ క్యాబినెట్ హోదా, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీవాసులు గణపతి ఆలయాన్ని నిర్మించడం చాలా అభినందనీయమని కొనియాడారు. గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మసకృతమని అన్నారు .ఈ కార్యక్రమం సందర్భంగా కాలనీవాసులకు విగ్రహ ప్రతిష్టాపన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షుడు కూచి సిద్దు డిసిసి డెలిగేట్ కొట్ట మనోహర్ గైక్వాడ్ హనుమంత్, మండల అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ మాజీ ఎంపీపీ పవన్, మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ ఆనంద్ బీర్ప్బార్ గంగాధర్ రేంజర్ల సాయిలు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

- సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- నేరెళ్ల పీ హెచ్ సీ ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- తంగళ్లపల్లి కేజీబీవీ సందర్శన, విద్యార్థినులకు పాఠాలు బోధన






**తెలంగాణ ప్రభ, (తంగళ్లపల్లి) :** ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని వైదులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పీహెచ్ సీ) ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్, ఫార్మసీ, వ్యాక్సిన్లు, ఓపీ, కాన్పుల రిజిస్టర్, ఫ్రిడ్జ్ లో వ్యాక్సిన్ తనిఖీ చేసి, వివరాలు తెలుసుకున్నారు. ఓ.పీ ఎంత మంది వచ్చారు? పీహెచ్ సీలో ఈ నెలలో ఇప్పటిదాకా ప్రసవాలు ఎన్ని చేశారు? కుక్క కాటు, డెంగ్యూ టెస్ట్ కిట్ల పై ఆరా తీయగా, ఈ రోజు 15 మంది ఓపీ రాగా, వారిలో ఇద్దరికీ రక్త పరీక్షలు చేశామని, ఈ నెలలో 19 కాన్పుల లక్ష్యం కాగా, 10 చేశామని, అన్ని టెస్ట్ కిట్లు, వ్యాక్సిన్ లు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి డాక్టర్ రేఖ తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని, ఇక్కడే అన్ని పరీక్షలు, వైద్యం అందించాలని సూచించారు. హాస్పిటల్, ఆవరణలో స్వచ్ఛత, పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా పై ప్రత్యేక దృష్టి పెట్టి టెస్ట్లు, మెడిసిన్ అందించాలని సూచించారు. హాస్పిటల్ కు కావాల్సిన కిట్లు, మందులు ఏమైనా అవసరం ఉంటే సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇక్కడ పీహెచ్ సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థులతో నిత్యం ప్రాక్టీసు చేయించాలి

విద్యార్థులతో నిత్యం చదవడం, రాయడం, ప్రశ్నలకు జవాబులు చెప్పేలా ప్రాక్టీసు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. తంగళ్లపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయం ఆవరణ, వంట సామాగ్రి స్టోర్ రూం, కిచెన్ పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారో చూశారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించి, పాఠాలు భోదించారు. మ్యాథ్స్, ఇంగ్లీష్, బయో సైన్స్ సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేశారు. టీచర్లు పాఠాలు బోధిస్తున్నప్పుడే విద్యార్థులు నోట్స్ రాసుకోవాలని సూచించారు. ఇక్కడ పీజీ సీ ఆర్ టీ సంతోషిణి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# టీకా వికటించి సౌదీలో యాతన వాపస్ తెప్పించాలని వేడుకోలు

- విదేశాంగ అధికారి పిఓఇకి ఫిర్యాదు చేసిన బాధితుడి తల్లి
- హైదరాబాద్ గల్ఫ్ మెడికల్ సెంటర్ నిర్లక్ష్యంపై విచారణకు డిమాండ్



To
The Protector of Emigrants
(POE), Hyderabad, Telangana
Ministry of External Affairs, Govt of India

Date: 22.08.2024

**Subject: Request for URGENT REPATRIATION from Saudi Arabia to India for medical treatment. Mr. Pothganti Chandra Shekhar getting bleeding from the wound of right arm. It is due to post vaccination infection related issue.**

My Son Mr. Pothuganti Chandra Shekhar, S/o. Mr. Pothuganti Pedda Lingam is suffering with serious health problem at Saudi Arabia. Kindly repatriate him to India for better treatment. He went Saudi Arabia as a cleaning supervisor on 11th July 2024. He is residing and working at Al Bad, Tabuk Region, Saudi Arabia. His residential area comes under the jurisdiction of the Consulate General of India (CGI), Jeddah, KSA.

Before leaving to Saudi, he was undergone medical examination at **SK Medical Center, Hyderabad** (GAMCA - GCC Approved Medical Examination Center) on 24th June 2024. He was injected a vaccine on the right arm which was painful. Later it became as wound and infectious. Now it is bleeding. It may be septic and fear of amputating the arm.

Kindly investigate the vaccine incident. Refer it to appropriate medical authority.

Please find his details below.

Indian Passport No. U-0047612
Iqama (Resident ID) No. 25801 80277
Saudi Mobile No. +96657 6812946
India WhatsApp No. +91 94904 40186
Employer: FMCO (Neom Community-2), Al-Bad, Tabuk, KSA

Thanking you.
Yours Sincerely
R.T.I of Pothuganti Laxmi
**(Mrs. Pothuganti Laxmi)**
W/o. Mr. Potuganti Pedda Lingam, H. No. 4-31/1, Village: Sangem,
Mandal: Korutla, Dist: Jagtial, Telangana. Pin: 505 462 Mobile: +91 89792 90120

**Copy to:** Mr. Guggilla Ravi Goud, Chairman, Gulf JAC
Telangana Gulf Workers Joint Action Committee. Mobile: +91 89783 73310




**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** గల్ఫ్ కు వెళ్లే క్రమంలో హైదరాబాద్ లోని ఒక 'గల్ఫ్ మెడికల్ సెంటర్' లో వైద్య పరీక్షలతో పాటు, టీకా ఇంజక్షన్ వేయించుకుని 'ఫిట్' సర్టిఫికెట్ తో సౌదీకి వెళ్లిన ఒక యువకుడు టీకా వికటించి అనారోగ్యం పాలైన సంఘటన బాధితుడి తల్లి విదేశాంగ శాఖ కు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. సౌదీలో ఉద్యోగం చేస్తున్న జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం సంగెమ్ గ్రామానికి చెందిన పోతుగంటి చంద్రశేఖర్ ఆరోగ్యం క్షీణిస్తున్నందున అత్యవసరంగా ఇండియాకు వాపస్ తెప్పించాలని అతని తల్లి లక్ష్మి గురువారం హైదరాబాద్ లోని విదేశాంగ శాఖ, పిఓఇ (ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రంట్స్) కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ ఆమె వెంట ఉన్నారు. చంద్రశేఖర్ జూన్ 24న హైదరాబాద్ లోని ఎస్కె మెడికల్ సెంటర్ (గల్ఫ్ దేశాలు గుర్తించిన వైద్య కేంద్రం) లో వైద్య పరీక్షలు చేయించుకున్నాడు. జులై 11 నాడు ఉద్యోగ వీసాపై సౌదీ అరేబియాలోని అల్-బాద్, తాబూక్ కు వెళ్లి ఫ్యామ్కో కంపెనీ నియోమ్ ప్రాజెక్ట్ లో క్లీనింగ్ సూపర్ వైజర్ గా చేరాడు. టీకా ఇంజెక్షన్ వలన ఇన్ఫెక్షన్ తో కుడి భుజం గాయమై రక్తం కారుతున్నా కంపెనీ యాజమాన్యం పట్టించుకోవడం లేదని మెరుగైన చికిత్స కోసం తనను ఇండియాకు పంపించాలని చంద్రశేఖర్ కోరుతున్నాడు. ఈమేరకు తన ఉద్యోగానికి రాజీనామా కూడా సమర్పించాడు. సెప్టిక్ అయి భుజం కొట్టేయాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చని అతను ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ఢిల్లీ లోని హెచ్.ఆర్. ఇంటర్నేషనల్ అనే రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా చంద్ర శేఖర్ సౌదీ వెళ్ళాడు. తన కుమారుడిని వాపస్ తెప్పించడంలో ఏజెన్సీ వారు సహకరించాలని తల్లి లక్ష్మి కోరారు. నిర్లక్ష్యంగా టీకా వేసి తన కుమారుడి అనారోగ్యానికి కారకులైన హైదరాబాద్ లోని ఎస్కె మెడికల్ సెంటర్ పై ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ తగిన విచారణ చేయాలని ఆమె కోరారు. టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి విజ్ఞప్తి మేరకు సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) వలంటీర్ రంజిత్ చిత్తలూరి బృందం చంద్రశేఖర్ కు సహకరిస్తున్నారు.

# విద్యార్థినుల భద్రతకు అధిక ప్రాధాన్యం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- పొక్సో యాక్ట్, గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ పై అవగాహన



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్పి అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం వెంకంపెట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన "పొక్సో పై చైతన్యం" అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిధిగా హాజరై బాల బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ,ఫోక్సో చట్టం గురించి,పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురించి,సోషల్ మీడియా,సైబర్ క్రైమ్ ల వలన కలుగే అనర్థాలపై అవగాహన కల్పించారు.జిల్లా పోలీస్ శాఖ విద్యార్థినుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని,విద్యార్థులు జీవితంలో చక్కటి లక్ష్యాలను ఎన్నుకుని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోలే తప్ప అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పొక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన పరచడానికి "పొక్సో పై చైతన్యం" పేరుతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

మైనర్ బాలికలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారికి పోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని,తద్వారా తమ విలువైన జీవితం అంతా జైల్లోనే మగ్గిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.
చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని హెచ్చరించారు.మహిళలను గౌరవించడం, వారికి అండగా నిలబడడం వంటివి అలవర్చుకోవాలని సూచించారు. చిన్నారులు తమకు ఇంట్లో,పాఠశాలలో,వీధుల్లో పొరుగువారితో ఎదురయ్యే రకరకాల వేధింపులు, అసభ్య ప్రవర్తన,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి నిర్భయంగా తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థినిలు మహిళలు మౌనం విడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని,నిర్భయంగా ముందుకు వచ్చి మీ సమస్యలను చెప్పుకున్నాప్పుడే మరింత భద్రత కల్పించగలువుతామని,మహిళలు,విద్యార్థినిలు జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల టౌన్ సి.ఐ కృష్ణ, జిల్లా సంక్షేమ అధికారి పి.లక్షీ రాజాం, సీడబ్ల్యూసీ చైర్పర్సన్ అంజయ్య,షీ టీం ఏ. ఏ. ఎస్.ఐ ప్రమీల, షీ టీం సిబ్బంది రమాదేవి, ప్రియాంక, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా ఐసిపిఎస్ సిబ్బంది సఖి సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత కంటి చికిత్స శిబిరం

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సిరిసిల్ల ప్రెసిడెంట్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ భానుచందర్ విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించారు. తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వెంకటేశ్వర ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి వనజ కుమారి, అధ్యాపకులు మురళి, సీతారామన్, నవీన్ రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాస్, గంగరాజు, సునీత, అనిత పాల్గొన్నారు.



## సంక్షేమ వసతి గృహం సందర్శన

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సందర్శించారు. సిరిసిల్లలోని బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న వసతి గృహాల్లో సరైన మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ముందుండి పోరాడతామని అన్నారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నాయకులు శ్రీనివాస్, వెంకటేష్, నవీన్, తిరుపతి, సాయి, రోహిత్ పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిదండ్రులు ప్రత్యక్ష దేవుళ్ళు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రథమ బహుమతి కిరణ్మయి, ద్వితీయ బహుమతి హర్షిత నైన్స్, తృతీయ బహుమతి ఎండి అప్సర బేగం, తో పాటు పలు విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి శుక్రవారం రోజున సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు చేపూరి బుచ్చయ్య. జనపాల శంకరయ్య, శివనగర్ పాఠశాల హెచ్ఎం మోతిలాల్, వెంకంపేట జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు దేవయ్య పాల్గొన్నారు.

## నెత్తురోడుతున్న మారపాక బ్రిడ్జి రోడ్డు

### మరమ్మతులు చేయండి

**తెలంగాణ ప్రభ, (వేములవాడ) :** బ్రిడ్జి కి ఇరు వైపుల ఉన్న గుంతల ను పూడ్చాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ వినతి పత్రం అందేశారు ఈ సందర్భంగా తను మాట్లడుతూ,మారుపాక మరియు సుద్దాల వెళ్లే రహదారి మధ్యలో మారపాక ఊరు చివరన కల్వర్టు పైన గతా కొన్ని సంవత్సరాల క్రితం 80 లక్షల వ్యయం తో బ్రిడ్జి నిర్మాణం చేపట్టినారు , అలగే బ్రిడ్జి కి ఇరు వైపులా రోడ్డును మట్టి తో నిర్మించడం వలన అది కొన్ని రోజులకే వర్షాలకు కృంగి గుంతలుగా ఏర్పడి వాహన దారుల ప్రమాదాలకు కారణం అవుతుంది, దీనిపై చాలాసార్లు అధికారులకు విన్నవించిన, అనేక వార్తా కథనాలు వచ్చిన ఇంతవరకు అధికారులు కావచ్చు ,నిర్మాణ కాంట్రాక్టర్ కావచ్చు పట్టించుకోకపోవడ చాలా బాధాకరం ,ఆ యొక్క గుంతల వలన వాహన దారులు యాక్సిడెంట్ కు గురి కావడం , లేదా వాహనాలు దెబ్బతినడం వంటివి జరిగి , వాహనదారులకు భారీ మొత్తంలో నష్టంకి గురి కావాల్సిన పరిస్తితి ఏర్పడుతుంది ,ఇప్పటికైనా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ఆ



యొక్క బ్రిడ్జికి ఇరువైపులా రోడ్డును గుంతలు లేకుండా నిర్మించి వాహన దారులు నష్ట పోకుండా చూడాలని డిమాండు చేశారు. లేనిపక్షంలో రెండు గ్రామాల ప్రజలతో నంది కమాన్ చౌరస్తా లో నిరసన కారణ కార్యక్రమానికి స్వీకారం చుడుతం అని హెచ్చరించారు కార్యక్రమంలో జింక శ్రీధర్, ప్రశాంత్, అరుణ్, మధు ప్రణయ్, కార్తీక్, సుధీర్ పాల్గొన్నారు.



## డ్రై డే పారిశుద్ధ్య నిర్వహణ

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 34 వార్డులో శుక్రవారం స్థానిక కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ ఆధ్వర్యంలో డ్రైడే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న పరిస్థితులు జాగ్రత్త ఉండాల్సిందిగా కోరారు. ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రతి వారంలో రెండు రోజుల చొప్పున వార్డులు డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్ రుణమాఫీ ధర్నా సరికాదు




### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణాన్ని మాఫీ చేసిందని రుణమాఫీకి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా చేయడంపై కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. సమావేశంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేరుతున్న తరుణంలో టిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు. రైతాంగానికి వాస్తవాలు తెలుసని ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలి అన్నారు. సమావేశంలో పీసీసీ సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా కార్యదర్శి వైద్య శివప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యన శివప్రసాద్, శ్రీకాంత్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికా వికాసం





డాక్టర్ కందేపి రాణీప్రసాద్

**బా**లికలలో అక్షరాస్యత శాతాన్ని పెంచి విద్యావంతులుగా మార్చి వారి కాళ్ళ మీద వారు నిలబడగలిగేలా చేసి మహిళల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా సమాజ పురోగతి సాధ్యమవుతుంది. నగరాలలో చూసినపుడు మాత్రమే బాలికా విద్య అధికంగా ఉన్నట్లు కనిపిస్తుంది. పల్లెటూళ్ళు, గ్రామాల్లో ఇప్పటికి బాలికా విద్య అంతంత మాత్రంగానే ఉంటున్నది. విద్యను అభ్యసిస్తే బాల్య వివాహాల శాతం తక్కువవుతుంది. కుటుంబంలో కూడా బాలికలు శ్రమ దోపిడీకి గురౌతున్నారు. మగపిల్లలతో పాటు సమానమైన చదువులు, జీతాలు రెండు లేవు. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు.బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి వారి హక్కులను వారికి తెలియచేసేందుకు ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. విద్యపోషణ, వైద్య సంరక్షణ, రక్షణ, చట్టపరమైన హక్కులు, గృహహింస, బలవంతపు బాల్య వివాహాలు వంటి ఎన్నో రకాల అసమానతలను బాలికలు ఎదుర్కొంటున్నారు. పాఠశాలల్లో సరియైన మరుగుదొడ్లు లేక ఎన్నో సమస్యల పాలవుతున్నారు. సహజ రుతుస్రావ సమయాల్లో ఎలాంటి పరిశుభ్రత పాటించాలో తెలియక అనారోగ్యం పాలవుతున్నారు.

ప్రతి సంవత్సరం అక్టోబర్ 11వ తేదిన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరపబడుతోంది. మహిళల ఆత్మగౌరవం కాపాడటం కోసం పోరాటం చేసిన "ఎలానార్ రూజ్వెల్ట్ " పుట్టిన రోజైన అక్టోబరు పదకొండో తేదిని అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరపటానికి ఐక్యరాజ్య సమితి గుర్తించింది 2012 సం:: అక్టోబర్ 11న తొలిసారిగా ఈ బాలికా దినోత్సవం జరపబడింది తొలిసారిగా 192 దేశాలు దీనిపై సంతకం చేశాయి. అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్ వెల్ట్ ఈ మనవ హక్కుల ప్రకటనలో స్త్రీ పురుష సమానత్వాన్ని ప్రతి బింబించేలా మ్యాన్ అన్నా పదాన్ని పీపుల్ గా మార్చింది. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, వివక్షత పై అవగాహన పెంచడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. బాలికలు, యువతులు వారి వారి రంగాలలో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన ప్రగతి అభివృద్ధిని పెంపొందించేలా ఈ బాలికా దినోత్సవ వేడుకలు జరుగుతాయి. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియజేయడమే గాకుండా, ఆ సమస్యలు పరిష్కరింపబడితే వచ్చే ఫలాల గురించి కూడా అవగాహన కలిగించడం ఈ దినోత్సవ ఉద్దేశ్యం. ప్రపంచ అభివృధికి చెందిన అనేక ప్రణాళికలలో బాలికలను చేర్చడం లేదు. వారి సమస్యలను పరిగణలోకి తీసుకోవడం లేదు.

ప్లాన్ ఇంటర్నేషనల్ సంస్థ రూపొందించిన " బికాజ్ ఐ యామ్ ఎ గర్ల్ " అనే ప్రచార కార్యక్రమం నుండి బాలికల దినోత్సవం నిర్వహించాలనే ఆలోచన వచ్చింది. ప్లాన్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా తన కార్యకలాపాలు నిర్వహించే ఒక ప్రభుత్వేతర సంస్థ. ఇది ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో బాలికలను సంరక్షించే ప్రాముఖ్యతపై అవగాహన పెంచుతుంది అన్ని దేశాలతో పాటు ఐక్యరాజ్య సమితిని పాల్గొన మనడంతో ఐక్యరాజ్య సమితి సర్వ సభ్య సమావేశం అధికారికంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవాణ్ని ప్రకటించింది. 20.వ సం:: డిసెంబర్ 19 వ తేదిన ఈ తీర్మానం అధికారికంగా గుర్తించబడింది. ప్రతి సంవత్సరం ఒక నినాదం పెట్టుకొని ఆ దిశగా కార్యక్రమాలు చేపడతారు.

1) **2012 – బాల్యవివాహాన్ని రూపుమాపడం.**
2) **2013 – బాలికల విద్య కోసం నూతనత్వం.**
3) **2014 – కౌమార బాలికలను సాధికార పరచడం, హింసను రూపుమాపడం.**
4) **2015 – కౌమార బాలికల శక్తి, విజన్ ఫర్ 2030.**
5) **2016 – బాలికల పురోగతి.**
6) **2017- సాధికారిక బాలికలు.**
7) **2018 – ఆమెతో ఒక నైపుణ్య బాలికల బృందం.**

ప్రతి సంవత్సరం ఒక నినాదం ద్వారా ముందుకు పోతూ మహిళల స్థితి గతులపై కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 2000 పైగా కార్యక్రమాలు, వేడుకలు జరిగాయి.

ఆసియా ఖండం లోని దేశాలలో ఒక్క భారతదేశంలోనే అతి తక్కువ అక్షరాస్యత కలిగిన బాలికలున్నారు. ఈనాటికి మహిళల జనాభాలో అక్షరాస్యులైన మహిళలు నలభై శాతం కన్నా తక్కువగానే ఉన్నారు. అంటే నేటికి భారతదేశంలో కనీసం 20 కోట్ల మంది నిరక్షరాస్యులే ఉన్నారు. ఈ నిరక్షరాస్యత అనేది కేవలం వారి జీవితం పైనే కాదు వారి కుటుంబ జీవితం పైన కూడా వ్యతిరేక ప్రభావం చూపుతుంది. నిరక్షరాస్యులైన మహిళలే ప్రసవ సమయాల్లో ఎక్కువగా మరణిస్తునట్లుగా అనేక అధ్యయనాల బట్టి తెలుస్తున్నది. పోషకాహారం తక్కువగా తీసుకోవటం, రక్తహినతకు గురవటం తత్పలితంగా ప్రసవ మరణాలు సంభవించటం చూస్తున్నాం. ఇవే కాక వారి పిల్లల పెంపకం మీద తల్లుల అక్షరాస్యతా శాతం ప్రభావం చూపిస్తున్నది. తల్లీ చదువుకున్నదయితే పిల్లల ఆరోగ్యం, పెంపకం టీకాల విషయంలో జాగ్రత్త పడుతుంది. పిల్లలకు మంచి విలువలు బోధించటంలో తల్లీ ప్రధాన పాత్రా పోషిస్తుంది. బాలికలకు కనీసం ప్రాథమిక విద్యను బోధించేలా విద్యా సంస్కరణలను చేపట్టి ఆదిశగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. నిరక్షరాస్యత జనాభా వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కుంటు పడుతుంది. విద్య పరంగా వెనకపడిన గ్రామాల్లో కస్తురిబా గాంధీ బాలికల విద్యాలయాల ఏర్పాటు చేయబడ్డాయి. పసికందుల మరణాలకు తల్లీ ఆక్షరాస్యత కూ సంబంధం ఉందని అంతర్జాతీయ పిల్లల వైద్య నిపుణుల సమావేశాల్లో తెలిపారు. నెలలు నిండకుండా పుట్టిన పిల్లల రక్షణ చెప్పే సూత్రాలను, పద్ధతులను అర్థం చేసుకోవాలంటే ప్రాథమిక విద్య అవసరం.

మంచి వాతావరణం నుంచీ వచ్చిన పిల్లలు మంచి ప్రవర్తన కలిగి ఉంటారు. ఎలాంటి పరిస్థితినైన విజయవంతంగా అధిగమించగలరు. కుటుంబం, పాఠశాల, సమాజం వాతావరణాలలో కలిసి మెలసి బతకాలంటే మంచి ప్రవర్తన అవసరం మంచి వాతావరణంలో పెరగని వారు నేర ప్రవృత్తి కలిగి ఉంటారని చాల అధ్యయనాల్లో తెలిసింది. పిల్లల్ని ప్రతిభావంతులుగా మలిచే విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే ప్రధాన పాత్రా వహిస్తారు.

బాలికలు ఆరోగ్యంగా పెరిగినట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారు. 18 సం:: వలందుగా పెళ్లి చేయకుండా అంటే బాల్య వివాహాలు జరగకుండా చూడటం కూడా సమాజం బాద్యత. సమాజంలో బాలికల పెంపకంతో కట్నాలు వంటి దురాచారాల వలన తల్లీదండ్రులు ఆడపిల్లల్ని కనడానికి ఇష్టపడటం లేదు. ఆడపిల్ల పుట్టిందని తెలియగానే వడ్లగింజ గొంతులో వేసి చంపేయడం, ఏ ముళ్ళ పొదల్లోనో పారేయడం వంటి అమానవత్వ సంఘటనలకు పాల్పడుతున్నారు. ఇంకా వైద్య శాస్త్రంలోని టెక్నాలజీని వాడుకొని కడుపులో ఉన్నా బిడ్డ అడా మగా అని తెలుసుకోని అడబిడ్డల్ని చంపేసే తల్లిదండ్రులు ఎందరో ఉన్నారు. ఫలితం జీవ సమతుల్యతలో ఆడపిల్లలు తగ్గిపోయే కేవలం మగ పిల్లలు మాత్రమే ఉంటె భవిష్య సమాజంలో పెళ్ళిళ్ళు ఎలా జరుగుతాయి. ఆడపిల్లల పెంపకలు భారం కావటం వల్లనే తల్లిదండ్రులు ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారు. కట్నాలు ఇచ్చి పెళ్ళిళ్ళు చేయడం లేకపోతే తల్లిదండ్రులు ఆనందంగా ఆడపిల్లల్ని పెంచుతారు.

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ చేసిన సర్వేలో బాలల్లో ముఖ్యంగా 6 – 12 సంవత్సరాల మధ్య వయసు వారు లైంగిక అత్యాచారాలకు హింసకు గురవుతున్నారని తెలిపింది. 21% బాలికలు త్రివమైన లైంగిక అత్యాచారాలకు గురవుతున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. ప్రతి ముగ్గురి బాలికల్లో ఇద్దరూ శ్రమ దోపిడీకి గురవుతున్నారు. 88% బాలలు తమ తల్లిదండ్రుల ద్వారానే శ్రమ దోపిడీకి గురవుతున్నారు. 50% లైంగిక అత్యాచారాలు పిల్లలకు బాగా నమ్మకమున్నవారు, కుటుంబంలోని బంధువుల వలననే జరుగుతున్నాయి. అస్సాం, బీహార్, డిల్లీ మరియు తెలుగు రాష్ట్రాలలోని బాలికలు ఎక్కువ శాతం లైంగిక అత్యాచారాలకు గురవుతున్నారు. చాల వరకు తల్లిదండ్రులే బాలికలను వివక్షతో చూస్తారు. మానసిక వేధింపులు విషయంలో బాల బాలికల మధ్య తేడా ఉండడం లేదు. బాలలైతే చాలు వేధింపులు అనుభవిస్తున్నారు.

దోపిడీ వివక్ష వంటి వాటిలో బాల కార్మికులు ముందుంటున్నారు. ఈనాడు ఇటుక బట్టిల్లో, క్వారీల్లో కర్మాగారాల్లో కంటికి కనిపించే బాల కార్మికులంటే రె సిడెన్సియల్ స్కూళ్ళు, హాస్టళ్ళలో పైకి చదువుకుంటూ కనిపించే బాలకార్మికులుంటారు. వారికి సరియైన నిద్ర, వ్యాయామం, మనసికోల్లాసం లేకుండా జైళ్ళ లాంటి స్కూళ్ళలో వత్తిడికి గురవుతున్నారు. పెద్ద జీతా ల కోసం ఆశపడుతూ పిల్లల సామర్థ్యాన్ని లెక్కలోకి తీసుకోకుండా పెద్ద చదువుల కోసం పోటీ పడమని తల్లీదండ్రులు హాస్టళ్ళలో తోస్తున్నారు. మంచి చెడు వ్యత్యాసాలు చెప్పేవారు లేక ఏది చేసినా మందలించేవారు లేక హాస్టళ్ళలో వింత ప్రవర్తనలు నేర్చుకుంటున్నారు. పిల్లల హక్కులను తల్లిదండ్రులు పరిరక్షించాలి. స్వేచ్ఛా వాతవరణంలో పిల్లలు పెరిగేల చూడాలి.